రుడా చైర్మన్‌గా రౌతు సూర్యప్రకాశరావు


రుడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న రౌతు సూర్య ప్రకాశరావు

సాక్షి, రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరం నగరాభివృద్ధి సంస్థ (రుడా) చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రుడా చైర్‌పర్సన్‌గా సేవలందించిన మేడపాటి షర్మిలారెడ్డి పదవీ కాలం కొద్ది రోజుల కిందట ముగిసింది. ఆమె స్థానంలో రౌతును నియమించారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా ఆయన పదేళ్ల పాటు సేవలందించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై నమ్మకం ఉంచి, అప్పగించిన ఈ పదవిని బాధ్యతతో నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా రౌతు చెప్పారు. రుడా కార్యాలయంలో చైర్మన్‌గా బుధవారం సాయంత్రం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

అశుతోష్ శ్రీవాత్సవ బాధ్యతల స్వీకరణ


కలెక్టర్ మాధవీలతను కలిసిన కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ

రాజమహేంద్రవరం సిటీ: కొవ్వూరు సబ్ కలెక్టర్‌గా అశుతోష్ శ్రీవాత్సవ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలతను, జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్‌భరత్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీవాస్తవను కలెక్టర్ మాధవీలత అభినందించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సబ్ కలెక్టర్‌గా కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. జేసీ తేజ్‌భరత్ కూడా శ్రీవాత్సవకు అభినందనలు తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌కి చెందిన శ్రీవాత్సవ 2021 ఐఏఎస్ బ్యాచ్ అధికారి. గ్వాలియర్‌లో బీఈ (ఎలక్ట్రానిక్స్) చదివి, 2021 సివిల్స్‌లో 223 ర్యాంక్ సాధించిన ఆయనను ఆంధ్రా కేడర్‌కు కేటాయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో అసిస్టెంట్ కలెక్టర్‌గా తొలి పోస్టింగ్ పొందారు. అక్కడి నుంచి సబ్ కలెక్టర్‌గా బదిలీపై కొవ్వూరు వచ్చారు.

విదేశీ విద్యాదీవెనతో ఉజ్వల భవిష్యత్తు

- కలెక్టర్ మాధవీలత
- జిల్లాలో నలుగురు విద్యార్థులకు రూ.39.34 లక్షలు మంజూరు

రాజమహేంద్రవరం సిటీ: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ఎంతో తోడ్పడుతోందని కలెక్టర్ మాధవీలత అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో జగనన్న విదేశీ విద్యాదీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక నిధులను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టర్ మాధవీలత, జాయింట్ ఎస్.తేజ్ భరత్, కార్పొరేషన్ కమిషనర్ కె.దినేష్ కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లుల ఖాతాకు జమ

కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా దీవెన కింద జిల్లాలోని ఎస్సీ, మైనారిటీ, ఈబీసీలకు చెందిన నలుగురు విద్యార్థులకు మొదటి, రెండవ విడతగా రూ.39,33,582 రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు జమ చేసిందన్నారు. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకంగా సివిల్ ప్రిలిమినరీ పాసైన విద్యార్థులకు రూ.లక్ష, మెయిన్ పరీక్షలో ఉత్తీర్ణులైతే అదనంగా మరో రూ.50 వేల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం అందిస్తోందని కలెక్టర్ మాధవీలత తెలిపారు.


నమూనా చెక్కు అందజేస్తున్న కలెక్టర్ మాధవీలత, కమిషనర్ దినేష్‌కుమార్

26 నుంచి ఆడుదాం ఆంధ్ర

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ మాధవీలత అన్నారు. ఈ పోటీల నిర్వహణపై బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మండల స్థాయి అధికారులకు కలెక్టర్ మాధవీలత దిశానిర్దేశం చేశారు. ఆడుదాం ఆంధ్ర పోటీలు ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 10 వరకూ జరుగుతాయన్నారు.

5న ఓటర్ల తుది జాబితా విడుదల

మార్పులు, చేర్పుల అనంతరం 2024 జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామని కలెక్టర్ మాధవీలత తెలిపారు. దానిని రాజకీయ పార్టీలకు అందజేస్తామని, ఏదైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. బుధవారం తన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

రేషన్ పంపిణీపై మరింత పర్యవేక్షణ

జిల్లా వ్యాప్తంగా జనవరి ఒకటి నుంచి రేషన్ సరకుల పంపిణీపై మరింత పర్యవేక్షణ చేపట్టనున్నట్టు కలెక్టర్ మాధవీలత, జేసీ తేజ్ భరత్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మండలస్థాయి అధికారులతో సమీక్షించారు. వారు మాట్లాడుతూ రేషన్ వాహనం ఏరోజు ఎందరికి నిత్యావసరాలు పంపిణీ చేసిందో వలంటీర్లు డేటా అప్లోడ్ చేయాలన్నారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు తప్పనిసరిగా రేషన్ వాహనాలను తనిఖీ చేయాల్సి ఉందన్నారు. మిచాంగ్ తుపాను కారణంగా అధిక వర్షపాతం నమోదైనా, ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ధాన్యం సేకరణ జరిగిందన్నారు. ఇప్పటి వరకూ 1,91,252 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్టు తెలిపారు. జిల్లాలో 97 శాతం ధాన్యం కోతలు పూర్తయ్యాయన్నారు.

అంగన్‌వాడీ కేంద్ర సందర్శన

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలు వందశాతం హాజరయ్యేలా సిబ్బంది చూపాలని, క్షేత్రస్థాయిలో ఆ పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. అన్నపూర్ణమ్మపేటలోని ఆరో నంబర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించారు.

ఆరోగ్యశ్రీలో పేదలకు మెరుగైన వైద్యం

- రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్
- జేగురుపాడులో కార్డుల పంపిణీ


జేగురుపాడులో ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్

కడియం: పేదలకు మరింత మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షల వరకూ సీఎం జగన్ పెంపుదల చేశారని వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్, ఏపీ స్టేట్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. మండలంలోని జేగురుపాడులో బుధవారం ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పల్లెలకు నిపుణులైన వైద్య బృందాలను పంపించి, పేదలకు ఆరోగ్య పరీక్షలు చేయించారన్నారు. ఈ కార్యక్రమం రెండవ విడత జనవరి నుంచి ప్రారంభమవుతుందన్నారు. జేగురుపాడు పంచాయతీ పరిధిలో 791 ఆరోగ్యశ్రీ కార్డులు అందిస్తున్నామన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య, పార్టీ నాయకులు బత్తుల రాము, ఈలి గోపాలం, కొండపల్లి పట్టియ్య, తోకల శ్రీనివాసరావు, సాపిరెడ్డి సూరిబాబు, శాక కిరణ్ కుమార్, సాపిరెడ్డి కామేష్, మెట్టల కౌశిక్, బాబీ, శ్రీధర్, ఊటుకూరి శైలజ, అయినవిల్లి వెంకటేశ్వరరావు, తాతపడి బాబీ, ఎంపీడీవో కె.రత్నకుమారి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వేమగిరి గ్రామానికి చెందిన కర్రి నూకాలమ్మ ఇటీవల భర్త మృతి చెందాడు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు. పిల్లలను చదివించడానికి ఆమె ఇబ్బందులు పడుతోంది. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్, ఏపీ స్టేట్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ ఆ కుటుంబానికి రూ.మూడువేలు ఆర్థిక సాయం చేశారు. ఇకపై ప్రతి నెలా రూ.మూడువేలు చొప్పున అందిస్తానని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించాలన్నారు.

పేదల ఇంటి ముంగిటకే వైద్య సేవలు

- పథకాలపై ప్రజలకు అవగాహన
- సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్


వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: ఇంటి ముంగిటికే వైద్యాన్ని అందించిన మనసున్న మారాజు జగనన్న అని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక 44వ డివిజన్లో పార్టీ ఇన్‌చార్జి బూరాడ కృష్ణ మాధురి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. రాష్ట్ర గాండ్ల తెలుకుల కార్పొరేషన్ చైర్ పర్సన్ సంకిస భవానీ ప్రియ పాల్గొన్నారు.
= సీఎం జగన్ అందిస్తున్న ఆరోగ్య సేవలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ చెప్పారు. స్థానిక 34వ డివిజన్ వార్డు ఇన్‌చార్జి, క్లస్టర్ ప్రెసిడెంట్ పోలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్యాపురం సచివాలయం పరిధిలో రూ.12.41 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యాయన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రెసిడెంట్ మజ్జి అప్పారావు, బర్రే కొండబాబు, పార్టీ నాయకులు సప్పా ఆదినారాయణ పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ


నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న విశ్వేశ్వరరావు, వెంకటేశ్వరరావు

ప్రకాశం నగర్: ప్రముఖ రంగస్థల నటుడు, బాబూ స్టూడియో వ్యవస్థాపకుడు ముసిని బాబూరావు ఐదో వర్ధంతిని బుధవారం కోటగుమ్మం బాబూ స్టూడియో వద్ద నిర్వహించారు. ఆయన కుమారుడు, విశ్వనాథ్ ధర్మ ప్రచార సేవాసంస్థ అధ్యక్షుడు ముసిని విశ్వేశ్వరరావు మాట్లాడుతూ బాబూరావు ఫొటోగ్రాఫర్‌గా రాణించారని, రంగస్థల నటుడిగా విభిన్న పాత్రలు పోషించి మెప్పించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పది మంది పేద కుటుంబాలకు నెల రోజులకు సరిపడా కిరాణా సరకులు, బియ్యం పంపిణీ చేశారు. నగర శెట్టి బలిజ, గౌడ సంఘం అధ్యక్షుడు రెడ్డి రాజు, కోశాధికారి గెద్దాడ హరిబాబు, నగర టీడీపీ అధ్యక్షుడు రెడ్డి మణి, ముసిని బాబులు, ఆంధ్ర కేసరి యువజన సమితి అధ్యక్షుడు దేశిరెడ్డి బలరాం నాయుడు, ఇన్నీసుపేట బ్యాంకు ఉపాధ్యక్షుడు గేడి అన్నపూర్ణ రాజు, గద్దే భగవాన్, వినియోగదారుల కోర్టు జడ్జి రాయుడు శ్రీనివాస రాజు పాల్గొన్నారు.

బ్రిడ్జ్ కోర్సుకు దరఖాస్తులు

ధవళేశ్వరం: పాలిటెక్నిక్ డిప్లొమోలో నేరుగా రెండో సంవత్సరంలో చేరేందుకు ప్రవేశ పరీక్ష కోసం నిర్వహించే బ్రిడ్జ్ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ పి.పరమేశ్వరరావు తెలిపారు. ఐటీఐలో రెండేళ్ల కోర్సు ఉత్తీర్ణులైనవారు అర్హులన్నారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ తదితర సబ్జెక్టులకు సంబంధించి జనవరి 2 నుంచి 31 వరకూ ప్రభుత్వ ఐటీఐలో ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. బ్రిడ్జ్ కోర్సు ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 1 నుంచి 3 వరకూ నిర్వహిస్తామన్నారు.

భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

రాజమహేంద్రవరం రూరల్: శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకుని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ ఆకుల వీర్రాజు పిలుపునిచ్చారు. పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యాన స్థానిక శ్రీ సత్యసాయి గురుకులంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను ఆయన సందర్శించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలని, ఇష్టమైన రంగంలో రాణించాలని అన్నారు. ప్రదర్శనను ప్రారంభించిన జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఎస్.అబ్రహం మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు. ఈ ప్రదర్శనలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన 57 ప్రాజెక్టులను రెండు రోజుల పాటు ప్రదర్శిస్తామని తెలిపారు. వీటిలో ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి, ఈ నెల 28న వైఎస్సార్ కడప జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు పంపుతామని చెప్పారు.

పేదల మేలు కోసం అడుగులు

కడియం: సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచీ రాష్ట్రంలో పేదల మేలు కోసమే అడుగులు వేస్తున్నారని మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి అన్నారు. వేమగిరి సచివాలయం 2లో బుధవారం వై ఏపీ నీడ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈవోపీఆర్‌డీ వీవీఎస్ఎస్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కె.రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ప్రదాత జగన్

ధవళేశ్వరం: సంక్షేమ పథకాల ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ తాటికొండ విష్ణుమూర్తి పేర్కొన్నారు. పిడింగొయ్యి గ్రామ సచివాలయం-3లో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈవోపిఆర్‌డి కృష్ణ,పంచాయతీ కార్యదర్శి రూప్‌చంద్, హుకుంపేట సొసైటీ అధ్యక్షుడు బొప్పన సుబ్బారావు, సచివాలయ కన్వీనర్లు ఇబ్రహీం, పల్లి అనిల్, కంతి లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు పడాల వీరరాఘవరెడ్డి, సిరసపల్లి శంకర్, పిల్లా లక్ష్మణరావు, ముప్పిడి రామారావు పాల్గొన్నారు.

పందిరి మహాదేవుడు వర్ధంతి

ప్రకాశం నగర్: కోటిలింగాలపేటలోని పందిరి మహాదేవుడు కోటిలింగాల సత్రం వ్యవస్థాపకుడు పందిరి మహాదేవుడు వర్ధంతిని బుధవారం సత్రం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మహాదేవుడి ఆశయాలను ముందుకు తీసుకువెళుతూ, పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న దేవదాయశాఖ సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు దుపట్లు పంపిణీ చేశారు.

నేడు దివ్యాంగుల ఉపకరణాల నమోదు శిబిరం

రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మార్గాని ఎస్టేట్స్‌లో దివ్యాంగుల ఉపకరణాల నమోదు శిబిరం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ తెలిపారు. ఆయన బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ బ్యాటరీ ట్రై సైకిళ్లు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, బ్లైండ్ స్టిక్కులు తదితర ఉపకారణాల కోసం దివ్యాంగులు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.